# 3 గంటలన్న కాంగ్రెస్‌కు కరెంట్ షాక్ తప్పదు

- కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కరెంట్ కష్టాలు
- 24 గంటల కరెంట్ కావాలాంటే కారు గుర్తుకు ఓటు వేయాలి
- ఆడబిడ్డగా ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసుకుందాం
- నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి
- రైతన్నకు మూడు గంటల కరెంట్ చాలన్న కాంగ్రెస్ కావాలా..?
- 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్న బీఆర్ఎస్ కావాలా..?
- బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దు
- నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి


కౌడిపల్లిలో నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రచారం


కౌడిపల్లి మార్కెట్‌లో ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

కౌడిపల్లి, నవంబర్ 23: వ్యవసాయానికి మూడు గంట కరెంట్ చాలన్న కాంగ్రెస్ కావాలా.. 24 గంటల ఉచిత కరెంట్ ఇచ్చే కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ కావాలా రైతులు ఆలోచించుకుని ఓటు వేయాలని ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. గురువారం కౌడిపల్లి మండలంలోని కంచన్‌పల్లి, బుర్గుగడ్డ, పాంపల్లి, సదాశివపల్లి, ధర్మసాగర్, కౌడిపల్లి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కౌడిపల్లి కేంద్రంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు చిలుముల వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. బ్యాండ్ బాజా, డప్పుచప్పుళ్లతో ఆటపాటలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జై తెలంగాణ.. జైజై కేసీఆర్ అంటూ నినాదాలు చేస్తూ, ర్యాలీల మధ్య ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. మీ ఆడబిడ్డగా తనను ఆశీర్వాదిస్తే, ఎమ్మెల్యే అన్న మదన్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అసైన్డ్ భూములపై రైతులకు పూర్తి హక్కులు కల్పిస్తామన్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. ఇంటింటికీ తాగునీరు అందిస్తున్నామన్నారు. అధికారంలోకి రాగానే మహిళలకు సౌభాగ్యలక్ష్మి అందిస్తామని, రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు. ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. కారు గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించి, కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేయాలని అభ్యర్థించారు.

**కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు రక్ష: ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి**

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కర్ణాటకలాగా కరెంట్ గోస పడాల్సిందేనని, ప్రజలారా మీ ఓటు రైతుబంధుకు వేస్తారో లేదా రాబంధులకు వేస్తారో ఆలోచించాలని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ కల్లబొల్లి మాటలు నమ్మొద్దన్నారు. కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష అని, అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకుపోతున్నామని అన్నారు. అభివృద్ధి, సంక్షేమమే కేసీఆర్ ధ్యేయమని, కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే మ్యానిఫెస్టోలో చెప్పిన అన్ని పథకాలు అమలుచేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజునాయక్, జడ్పీటీసీ కవితా అంబర్‌సింగ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సారా రామాగౌడ్, మండల వైస్ ఎంపీపీ నవీన్‌గుప్తా, పీఏసీఎస్ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పద్మానర్సింహారెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యుడు హైమద్, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, కౌడిపల్లి ఎంపీటీసీ కాలేరు మంజుల శివాంజనేయులు, నాయకులు దుర్గారెడ్డి, నర్సింగ్‌రావు, శ్రీనివాస్‌రావు, శ్రీనివాస్‌గౌడ్ తదితరలు పాల్గొన్నారు.


కౌడిపల్లి మండలంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి


కౌడిపల్లిలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి, అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డికి స్వాగతం పలుకుతున్న మహిళలు


పల్వట్లలో ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్‌కు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు,


ఎమ్మెల్యేకు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న మహిళలు

# కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ..కోరి కష్టాలు తెచ్చుకున్నట్టే

- అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్
- అభివృద్ధిని చూసి ఓటు వేయాలి
- అందుబాటులో ఉన్న ఎమ్మెల్యే కావాలా.. హైదరాబాద్‌లో ఉండే ఎమ్మెల్యే కావాలా?

వట్‌పల్లి, నవంబర్ 23: కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కోరి కష్టాలు కొని తెచ్చుకున్నట్టే అని అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ అన్నారు. గురువారం మండలంలోని పల్వట్ల, ఖాదిరాబాద్, సాయిపేట, మర్వేల్లి, బీజీలీపూర్, కేరూర్ గ్రామాల్లో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భగా క్రాంతి కిరణ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లలో చేసిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కరెంటు కష్టాలు, సంక్షేమ పథకాలు మరిచిపోవాలన్నారు. రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి కేసీఆర్‌పే గెలిపించుకుని మరింత అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. స్థానికుడిగా అనుక్షణం మీకు అందుబాటులో ఉంటూ కరోనా వంటి కష్టకాలంలో సేవలందించానన్నారు. ప్రజల బాగోగులు తెలుసుకున్నామని, అలాంటి కష్ట సమయంలో కాంగ్రెసోళ్లకు ప్రజలు గుర్తుకు రాలేదన్నారు. ప్రజల బాగోగులు పట్టించుకోని కాంగ్రెస్‌కు మనం అధికారం ఇస్తే ప్రజలను నట్టేట్లో ముంచడం కాయమని.. అలాంటి నాయకులు మనకు అవసరమా అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలోనే ప్రజలు గుర్తుకు వస్తున్న కాంగ్రెస్‌కు ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే అన్నారు. బీఆర్ఎస్ హయాంలో సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేదు.. అభివృద్ధి జరగని గ్రామంలేదు.. కేసీఆర్‌కు ముచ్చటగా మూడోసారి గెలిపించి హ్యాట్రిక్ సీఎంగా బహుమతి అందిచాలన్నారు. కార్యక్రమంలో స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి, సర్పంచ్ స్వర్ణలత, ఎంపీటీసీ సుజాత, మాజీ జడ్పీ చైర్మన్ బలయ్య, వరం అధ్యక్షుడు వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి శివాజీరావు, రైతుబంధు అధ్యక్షుడు అశోక్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వినోద్, నాయకులు జగదీశ్వర్, వీరేశం, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట

**సాబేర్‌హుస్సేన్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఫరూఖ్‌హుస్సేన్**



చేగుంటలో మైనార్టీ నాయకుడి పుట్టినరోజు వేడుకల్లో మాట్లాడుతున్న దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి, పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్ తదితరులు

చేగుంట, నవంబర్ 23 : మైనార్టీల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేసిందని, ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్ హుస్సేన్ అన్నారు. మండల కేంద్రమైన చేగుంటకు చెందిన మైనార్టీ నాయకుడు సాబేర్‌హుస్సేన్ పుట్టిన రోజు వేడుకలను మండల కేంద్రమైన చేగుంటలో ఘనంగా జరుపుకొన్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్ హుస్సేన్ పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ సీఎం కేసీఆర్ మైనార్టీ సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. బీఆర్ఎస్ పార్టీతోనే అన్ని వర్గాలకు అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రభాకర్‌రెడ్డి కోరగా, మైనార్టీ నాయకులు పూర్తి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మంచికట్ల శ్రీనివాస్, చేగుంట మండల మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ ఓసామొద్దీన్, నార్సింగి మండల మైనార్టీ నాయకులు రబ్బాని, ముజ్జు, ఆలీ, మహ్మద్ అలీ, రైస్‌ఉన్నిసా బేగం, షకీల్, రహిమొద్దీన్, సమ్మీ పటేల్, బాకర్, జునైద్, చాన్ ఖురేశ్‌తో పాటు,చేగుంట,నార్సింగి మండలాల మైనార్టీ నాయకులు ఉన్నారు.